మురుగు సమస్యతో ఇబ్బందులు

- కూకట్‌పల్లి డివిజన్‌లో పొంగిపొర్లుతున్న డ్రైనేజీలు
- పట్టించుకోని అధికారులు
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజలు

కూకట్‌పల్లి, ఏప్రిల్ 17(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి పరిధిలోని పలు కాలనీల్లో మురుగు సమస్య తీవ్రంగా ఉంది. మ్యాన్‌హోళ్లు పొంగిపొర్లుతున్నాయి. దీంతో రోడ్లపై మురుగు నీరు పారుతూ తీవ్ర దుర్వాసన వస్తుండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మురుగు సమస్య ఉన్నప్పటికీ అధికారులు నామమాత్రంగా మరమ్మతులు చేసి వెళ్లిపోతున్నారని స్థానికులు మండిపడుతున్నారు. కూకట్‌పల్లి డివిజన్ పరిధిలో ప్రతిరోజూ ఎక్కడో ఓ చోట రోడ్లపై నీరు పారుతూనే ఉంటుంది. అయినా అధికారులు మాత్రం ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. కూకట్‌పల్లి ప్రకాశ్‌నగర్‌లోని చేపల మార్కెట్ రోడ్డులో లీకేజీలతో నిత్యం ఇబ్బందులు ఎదురవుతున్నాయి. చిన్నపాటి వర్షం పడినా రోడ్లపై నీరు నలిచి వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. అదే దారిలో మ్యాన్‌హోళ్లు పొంగిపొర్లుతున్నాయి.

ఆస్‌బెస్టస్ కాలనీలో..

కూకట్‌పల్లి డివిజన్ ఆస్‌బెస్టస్ కాలనీలో పలు చోట్ల నీటి లీకేజీలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు డ్రైనేజీ పొంగిపొర్లుతుండటంతో మురుగు నీరు రోడ్లపై పారుతోంది. దీంతో ఈ ప్రాంతమంతా దుర్వాసన వెదజల్లుతోంది. గత కొద్ది రోజులుగా ఇదే పరిస్థితి ఉందని.. అయితే జలమండలి అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

సమస్యను వెంటనే పరిష్కరించాలి

ఆస్‌బెస్టస్‌కాలనీలో వాటర్ లీకేజీలతో కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా మురుగు నీరు రోడ్డుపై పారుతుండటంతో ఈ ప్రాంతం అపరిశుభ్రంగా మారింది. అధికారులు వెంటనే స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి. కాలనీలో పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారు. వీలైనంత త్వరగా మురుగు సమస్యను పరిష్కరించాలి. *- నరేశ్, ఆస్‌బెస్టస్ కాలనీ అధ్యక్షుడు*

వీలైనంత త్వరగా పరిష్కరిస్తున్నాం

మురుగు సమస్యపై ఫిర్యాదులు అందిన వెంటనే పరిష్కరిస్తున్నాం. కూకట్‌పల్లి డివిజన్ పరిధిలో మా దృష్టికి వచ్చిన వాటిని పరిశీలిస్తాం. మురుగు,నీటి లీకేజీల విషయంలో ఎలాంటి సమస్య ఎదురైనా త్వరగా పరిష్కరించి కాలనీవాసులకు ఇబ్బందులు లేకుండా చేస్తున్నాం. ప్రజలు నీటిని వృథా చేయకుండా పొదుపుగా వాడుకోవాలి. *- నాగప్రియ, డీజీఎం, జలమండలి*





కూకట్‌పల్లి ప్రకాశ్‌నగర్‌లో మ్యాన్‌హోల్ లీకేజీ దృశ్యం, ఆస్‌బెస్టస్ కాలనీలో రోడ్లపై పారుతున్న మురుగు నీరు

సీసీ రోడ్డు నిర్మాణంలో నాణ్యత పాటించాలి



పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ సతీష్‌గౌడ్

ఫతేనగర్, ఏప్రిల్ 17(ఆంధ్రజ్యోతి): సీసీ రోడ్డు నిర్మాణంలో నాణ్యత పాటించి సకాలంలో పనులు పూర్తి చేయాలని కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్ కాంట్రాక్టర్‌కు, అధికారులకు సూచించారు. గురువారం ఉదయం డివిజన్ పరిధిలోని జవహర్‌నగర్‌లో రూ.15 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను డివిజన్ ఏఈ రాధాకృష్ణతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు రాము ముదిరాజ్, వెంకటేశ్, జితేందర్, కీర్తి, ఉమారాణి, చిట్టి జయమ్మ, డి.బాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

తోటి వారికి సాయం చేయాలన్న ఆలోచన గొప్పది

- మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ



కార్యక్రమంలో పాల్గొన్న సర్వే సత్యనారాయణ, బాబు మోహన్

కేపీహెచ్‌బీకాలనీ, ఏప్రిల్ 17(ఆంధ్రజ్యోతి): తోటి వారికి సహాయం చేయాలన్న ఆలోచన గొప్పదని మాజీ కేంద్ర మంత్రి సర్వే సత్యనారాయణ అన్నారు. బుధవారం రాత్రి జేఎన్‌టీయూలో నిర్వహించిన ఆదరణ ఫౌండేషన్ 22వ వార్షికోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రజాలోచన వేదిక అధ్యక్షులు విద్యా వెంకట్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ఆయనతో పాటు మాజీ మంత్రి బాబు మోహన్ హాజరయ్యారు. స్వచ్ఛంద సంస్థలకు ఆదరణ ఫౌండేషన్ దిక్సూచిగా నిలుస్తుందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. పీఎస్ఆర్‌కే భగవాన్, ఐఆర్ఎస్ సంజీవరావు, చిన్నబాబు, మార్త రమేష్, యోబు, సినీ నటి శివపార్వతి, శేరి సతీష్‌రెడ్డి, సాధు ప్రతాప్ రెడ్డి, మేకల షైఖేల్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న జలమండలి అధికారుల తనిఖీలు



గాయత్రి నగర్‌లోని ఓ అపార్ట్‌మెంట్లో తనిఖీ చేసి పట్టుకున్న మోటారు

అల్లాపూర్, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): నల్లాలకు పంపుసెట్లు బిగించి నీటిని తోడుకుంటున్న పలువురిపై గురువారం అధికారులు చర్యలు తీసుకున్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్‌లోని జ్యోతినగర్, పర్వత్ నగర్, గాయత్రి నగర్ కాలనీల్లో పలు ఇళ్ల యజమానులు మోటార్ పంపు సెట్లు బిగించి నీటిని అక్రమ పద్ధతుల్లో తోడుకుంటుండగా జలమండలి అధికారులు తనిఖీ చేసి పట్టుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన గాయత్రి నగర్ సెక్షన్ మేనేజర్ అన్వేత్ కుమార్ నల్లాకు మోటారు పంపు సెట్ బిగించి తోడుకోవడం అక్రమమని, ప్రస్తుతానికి రూ.500 నుంచి 2,000 పెనాల్టీ వేసి 8 మోటార్లు సీజ్ చేసినట్టు తెలిపారు, అయితే ఇదే పునరావృతం అయితే క్రిమినల్ కేసులు నమోదు చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు.



ఈడీ కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఈడీ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ నాయకుల నిరసన

బాలానగర్, ఏప్రిల్ 17(ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలైన సీబీఐ, ఈడీలను బీజేపీ తమ రాజకీయ ప్రత్యర్థులపై కక్ష సాధింపుల కోసం వినియోగిస్తోందని కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్ మండిపడ్డారు. నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పేర్లను ఈడీ చార్జిషీట్లో చేర్చినందుకు నిరసనగా ఏఐసీసీ, టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు గురువారం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఈడీ కార్యాలయ ముట్టడికి తరలివెళ్లారు. మొదట నేతలంతా పైజంక్షన్ అంబేడ్కర్ విగ్రహం వద్దకు చేరుకుని ఈడీ, మోదీ, అమిత్‌షాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం ర్యాలీగా తరలివెళ్లారు కార్యక్రమంలో కాంగ్రెస్ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, సీనియర్ నాయకుడు శేరి సతీష్ రెడ్డి పాల్గొన్నారు.

సెలవులకు ఊరెళ్తే జాగ్రత్తలు తీసుకోండి

- చందానగర్ సీఐ సుంకరి విజయ్

భెల్‌కాలనీ, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): మరికొద్ది రోజుల్లో పాఠశాలలకు సెలవులు ఇవ్వనున్న నేపథ్యంలో పుణ్యక్షేత్రాలు, ఊళ్లకు వెళ్లేవారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చందానగర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సుంకరి విజయ్ సూచించారు. ఇళ్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, సమీపంలోని పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలన్నారు. ఇరుగుపొరుగు వారికి సమాచారం ఇచ్చి ఇంటిపై నిత్యం నిఘా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. విలువైన వస్తువులు, ఆభరణాలకు భద్రత ఉండేలా చూసుకోవాలని, లాకర్లలో పెట్టుకుంటే మంచిదని ఆయన సలహా ఇచ్చారు. గ్రామాలకు, దూర ప్రాంతాలకు వాహనాల్లో వెళ్లేవారు మద్యం తాగి వాహనాలను నడపొద్దని సూచించిన ఆయన.. సరదా కంటే జీవితం ముఖ్యమన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. మద్యం తాగి వాహనాలు నడపడం ద్వారా తాము ఇబ్బందులు పడడంతో పాటు ఎదుటివారిని సైతం ప్రమాదాల బారిన పడేలా చేస్తారన్నారు. నిబంధనలు పాటిస్తూ ప్రయాణాలు చేస్తే అందరికీ మంచి జరుగుతుందని సీఐ విజయ్ సూచించారు.

ప్రేమ విఫలమై యువతి ఆత్మహత్య

రాయదుర్గం, ఏప్రిల్ 17(ఆంధ్రజ్యోతి): ప్రేమ విఫలమై ఓ యువతి భవనం పైనుంచి దూకి ఆత్మహత్య చేసుకున్న ఘటన రాయదుర్గం పోలీసుస్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్‌ఐ రాములు తెలిపిన వివరాల ప్రకారం.. అసోంకు చెందిన సుల్తానాబేగం(26) మూడు సంవత్సరాల క్రితం బతుకుదెరువు కోసం నగరానికి వచ్చి ఓ హోటల్‌లో వెయిటర్‌గా పనిచేస్తుంది. హోటల్ యాజమాన్యం ఇచ్చిన రూమ్‌లోనే నివాసం ఉంటుంది. కల్‌కత్తాకు చెందిన సైదులు షేక్ గచ్చిబౌలిలోని ఓ హోటల్‌లో వెయిటర్‌గా పనిచేస్తూ అంజయ్యనగర్‌లోని బంజారా బస్తీలో అద్దెకు ఉంటున్నాడు. వీరిద్దరి మధ్య స్నేహం కుదిరి మూడు సంవత్సరాలుగా ప్రేమించుకుంటున్నారు. ఈ క్రమంలో సుల్తానాబేగం కుటుంబ సభ్యులు ఆమెకు పెళ్లి సంబంధాలు చూస్తున్నారు. విషయం తెలుసుకున్న ఆమె తనకు సంబంధాలు చూస్తున్నారని, పెళ్లి చేసుకోవాలని సైదులును కోరింది. అతడు పెళ్లికి నిరాకరించడంతో బుధవారం రాత్రి మరోసారి నిలదీసింది. దీంతో అతడు ఆమె ఫోన్ నంబర్‌ను బ్లాక్ చేశాడు. దీంతో గురువారం తెల్లవారుజామున సుల్తానా బేగం అతడు నివాసం ఉంటున్న భవనంపైకి వెళ్లి ఆరో అంతస్తు నుంచి దూకింది. స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చి ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ రాములు తెలిపారు.

జలమండలి మేనేజర్‌పై కార్పొరేటర్ ఆగ్రహం



జలమండలి మేనేజర్‌తో సమావేశమైన కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్

కేపీహెచ్‌బీకాలనీ, ఏప్రిల్ 17(ఆంధ్రజ్యోతి): క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను తెలుసుకోకుండా ఇష్టం వచ్చినట్లు బస్తీల్లో నల్లాలకు పెట్టిన మోటార్లను సీజ్ చేస్తామంటే ఎలా అని మూసాపేట్ కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ జలమండలి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు మూసాపేట్, మోతీనగర్ సెక్షన్ల జలమండలి మేనేజర్ విలియం ప్రకాష్‌ను గురువారం ఆంజనేయనగర్‌లోని ఆయన కార్యాలయంలో కార్పొరేటర్ కలిసి బస్తీల్లో ప్రజల ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. లో ప్రెషర్‌లో నీళ్లు ఇస్తుంటే రెండవ, మూడవ ఫ్లోర్‌కు ఎలా వెళ్తాయని, బస్తీల్లో పర్యటిస్తే ప్రజలు సమస్యలు తెలుస్తాయని కార్పొరేటర్ అన్నారు. గతంలోనూ నీటి సమస్యలపై మీకు విన్నవించినా ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. వివిధ రాష్ట్రాల నుంచి బతుకుదెరువు కోసం మూసాపేట్ ప్రాంతానికి వచ్చిన పేదలకు తాగునీరు కూడా ఇవ్వకపోతే ఎలా అని ప్రశ్నించారు. మోటార్లు సీజ్, జరిమానాలు కాకుండా భరత్‌నగర్ ఈడబ్ల్యూఎస్, జనతానగర్, వడ్డెర బస్తీ, చైతన్య బస్తీల్లో ఏ మేరకు నీటి సరఫరా ఇస్తున్నారో ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. నల్లాదారులను భయభ్రాంతులకు గురిచేయకుండా వారికి సరిపడా నీళ్లు ఇచ్చే ఆలోచన చేయాలని కార్పొరేటర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎర్ర స్వామి, మల్లేష్ గౌడ్, ఐలయ్య, పోలాకి కిషోర్, రమేష్ నాయర్, అభిలాష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గంధం మహోత్సవం



ముస్లింలతో కలిసి గంధం మహోత్సవంలో పాల్గొన్న వెంకటేష్‌గౌడ్

హైదర్‌నగర్, ఏప్రిల్ 17(ఆంధ్రజ్యోతి): బాచుపల్లిలో ఉన్న హజ్రత్ జితే పీర్ దర్గా గంధ మహోత్సవం సందర్భంగా ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎన్టీఆర్‌నగర్, కేటీఆర్‌నగర్ కాలనీల నుంచి బుధవారం రాత్రి చాదర్ సమర్పించే కార్యక్రమానికి ర్యాలీగా తరలివెళ్లారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ముస్లింలతో కలిసి ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాండల్ షరీఫ్ ఉత్సవాలకు వెళ్తున్న ముస్లింలకు కార్పొరేటర్ శుభాకాంక్షలు తెలిపారు.

రోడ్డుకు మరమ్మతులు చేయాలని వినతి..

ఆల్విన్‌కాలనీ డివిజన్ వెంకట పాపయ్యనగర్‌లోని రోడ్డు నంబర్ 1లో ఇటీవల డ్రైనేజీ పనులు పూర్తయ్యాయని, సీసీ రోడ్డు ప్యాచ్‌వర్క్ పూర్తి చేయాలని స్థానికులు గురువారం కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. స్పందించిన కార్పొరేటర్ అధికారులతో మాట్లాడి పనులు పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, షౌకత్ అలీ మున్నా తదితరులు పాల్గొన్నారు.

శేరిలింగంపల్లి సర్కిల్ అధికారులకు కమిషనర్ సన్మానం



గచ్చిబౌలి, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): 2024-25 ఆర్థిక సంవత్సరంలో శేరిలింగంపల్లి సర్కిల్ అత్యధికంగా ఆస్తిపన్ను వసూలు చేసి మొదటి స్థానంలో నిలవడంతో నగర కమిషనర్ ఇలంబరిది సర్కిల్ అధికారులను అభినందించారు. వరుసగా మూడవ ఏడాది ప్రథమ స్థానంలో నిలిచిన నేపథ్యంలో సిబ్బందికి అవార్డులు అందించి సన్మానించారు. రాబోయే రోజుల్లోనూ ఇదే స్థాయిలో పన్ను వసూలు చేయాలని అధికారులకు సూచించారు. శేరిలింగంపల్లి, పటాన్‌చెరువు సర్కిల్స్ అధికారులు, సిబ్బంది, రెవెన్యూ అధికారులు, బిల్ కలెక్టర్లు, ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్లను ప్రత్యేకంగా అభినందించారు. కాగా, శేరిలింగంపల్లి లక్ష్యం రూ.286 కోట్లు కాగా.. రూ.288.13 కోట్ల పన్ను వసూలైంది. జోనల్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్లు కష్టపడడం వల్లే మంచి ఫలితాలు సాధించారని, ఇతర సర్కిళ్ల అధికారులు సైతం ఇలానే పనిచేయాలని కమిషనర్ సూచించారు.



పాఠశాలను పరిశీలిస్తున్న బీజేపీ నాయకులు

పాఠశాల భవనానికి మరమ్మతులు చేయాలి

హైదర్‌నగర్, ఏప్రిల్ 17(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే విద్యకు ప్రాధాన్యత కల్పిస్తామని చెప్పిన నాయకులు విద్యార్థులకు కనీస వసతులు కల్పించడంలో విఫలమయ్యారని బీజేపీ నాయకులు ఆరోపించారు. బీజేపీ చలో బస్తీ కార్యక్రమంలో భాగంగా గురువారం వివేకానందనగర్ వెంకటేశ్వరనగర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 30ఏళ్ల క్రితం నిర్మించిన భవనం కావడంతో వర్షానికి క్లాసురూంలో నీరు చేరి విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులకు ఈ విషయం తెలిసినా పట్టనట్లు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మరమ్మతులు చేయించాలని, లేదంటే పార్టీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో వివేకానందనగర్ డివిజన్ అధ్యక్షుడు వంశీరెడ్డి, నాయకులు రవీందర్‌రావు, గోపాల్‌రావు, వేణు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, ఏప్రిల్ 17(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమోటా 15, వంకాయ 18, బెండకాయ 35, పచ్చి మిర్చి 35, బజ్జి మిర్చి 28, కాకరకాయ 35, బీరకాయ 35, క్యాబేజీ 10, బీన్స్ 65, క్యారెట్ 19, గోబి పువ్వు 18, దొండకాయ 23, చిక్కుడుకాయ 55, గోరు చిక్కుడు 40, బీట్‌రూట్ 17, క్యాప్సికం 40, ఆలుగడ్డ 25, కీర 13, దోసకాయ 18, సొరకాయ 12, పొట్లకాయ 18, కంద 85, ఉల్లిపొరక 28, ఉల్లిగడ్డ 17, మామిడి కాయ 15-20, అరటికాయ 8-9, చామగడ్డ 35, ముల్లంగి 4-5, చిలగడ దుంప 30, గుమ్మడికాయ 30, నిమ్మకాయలు 60-70, మునగ కాయలు 5-6, పచ్చిబఠాణి 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 40, ఎండు మిర్చి 160, అల్లం 80, వెల్లుల్లి 140, చింతపండు 160, పండు మిర్చి 80, ఉసిరి 95, కరివేపాకు 70, పర్వల్ రూ.60, పల్లికాయ 50, లోబా 23, ఆ కాకరకాయ 60. పైన పేర్కొన్న ధరలు ఈ రోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

అంతర్జాతీయ క్రికెట్ పోటీలకు నగర విద్యార్థులు





కొప్పుల మారుతి, మున్నసామి కార్తీక్

కేపీహెచ్‌బీకాలనీ, ఏప్రిల్ 17(ఆంధ్రజ్యోతి): నేపాల్‌లో జరిగే అంతర్జాతీయ క్రికెట్ పోటీల్లో పాల్గొనేందుకు నగరంలో చదువుతున్న ఇంజనీరింగ్ విద్యార్థులు కొప్పుల మారుతి, మున్నసామి కార్తీక్ ఎంపికయ్యారు. వీరిద్దరూ గతంలో అండర్-16, అండర్-19లో తెలంగాణ నుంచి పాల్గొన్నా.. ఆ తర్వాత ఇక్కడ అవకాశాలు రాకపోవడంతో ఏపీ వైపు దృష్టి పెట్టారు. దీంతో ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఒంగోలులో శిక్షణ పొందారు. నైన్ ఏ సైడ్ క్రికెట్ అసోసియేషన్ నిర్వహించిన పోటీల్లో వీరిద్దరూ సెలక్ట్ అయ్యారు. మారుతి బండ్లగూడలోని ఏఎఆర్ ఇంజనీరింగ్ కళాశాల, కార్తీక్ ఘట్కేసర్‌లోని సంస్కృతి ఇంజనీరింగ్ కళాశాలలో చదువుతున్నారు. వీరిద్దరూ ఆల్ రౌండర్ కేటగిరీలో మే 26వ తేదీ నుంచి 31 వరకు నేపాల్‌లో జరిగే అంతర్జాతీయ క్రికెట్ పోటీల్లో ఆడనున్నారు.

క్షమాపణలు చెప్పిన బండి రమేష్

బాలానగర్, ఏప్రిల్ 17(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్ బుధవారం రాత్రి ఓ వీడియో ద్వారా దళిత నాయకులు కోరిన విధంగా క్షమాపణలు తెలియజేశారు. అంబేడ్కర్ జయంతి రోజున గుర్రపు బగ్గీలో కూర్చున్నది వాస్తవమేనని, అందులో అంబేడ్కర్ చిత్రపటం ఉన్నదనే విషయం గమనించక పోవడం తన తప్పిదమే అన్నారు. అంబేడ్కర్ అంటే తనకు అపారమైన గౌరవం ఉన్నదని, శేరిలింగంపల్లిలో దళితులతో కలిసి అంబేడ్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. సోమవారం జరిగిన ఘటనపై క్షమాపణ చెబుతున్నానని, అంబేడ్కర్ కూడా మన్నించాలని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు.

మే 3, 4 తేదీల్లో పవర్ లిఫ్టింగ్ చాంపియన్‌షిప్ పోటీలు



బ్రోచర్ ఆవిష్కరణ అనంతరం మాట్లాడుతున్న కార్పొరేటర్ నర్సింహ యాదవ్

ఓల్డుబోయినపల్లి, ఏప్రిల్ 17(ఆంధ్రజ్యోతి): తెలంగాణ పవర్ లిఫ్టింగ్ చాంపియన్‌షిప్ 2025 ఇన్విటేషన్, బ్రోచర్‌ను కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్, తెలంగాణ పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్‌గౌడ్‌తో కలిసి తన నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నర్సింహ యాదవ్ మాట్లాడుతూ.. మే 3, 4 తేదీలలో ఓల్డుబోయినపల్లి డివిజన్ మల్లికార్జున కాలనీలో ఉన్న భాగ్యశ్రీ గార్డెన్‌లో ఈ పోటీలు ఉంటాయని తెలిపారు. రమేష్‌గౌడ్ మాట్లాడుతూ.. సబ్ జూనియర్, జూనియర్, సీనియర్, ఆల్ మాస్టర్స్, పురుషులు, మహిళలకు పోటీలు ఉన్నాయని చెప్పారు. యువకుల్లో పోరాట పటిమను, క్రీడల పట్ల ఆసక్తి పెంచేందుకు నర్సింహ యాదవ్ పోటీల నిర్వహణకు సహకారం అందించడం అభినందనీయమన్నారు.

వరంగల్ సభను విజయవంతం చేయండి

పార్టీ శ్రేణులకు కార్పొరేటర్ సత్యనారాయణరావు పిలుపు

కూకట్‌పల్లి, ఏప్రిల్ 17(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పాలనలో ప్రజలు విసిగిపోయారని, మరోసారి బీఆర్ఎస్ పాలన కోరుకుంటున్నారని కూకట్‌పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణరావు అన్నారు. గురువారం కూకట్‌పల్లిలోని సాయిబాబానగర్ కాలనీలో కూకట్‌పల్లి, శేరిలింగంపల్లికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్తలతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 27న జరిగే వరంగల్ సభకు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలనీ బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. కూకట్‌పల్లి డివిజన్‌లో అభివృద్ధి పనుల కోసం గత 15 నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కపైసా ఇవ్వలేదన్నారు. కల్యాణలక్ష్మి చెక్కుతో పాటు తులం బంగారం ఇస్తామన్నారని.. బూటకపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్‌కు త్వరలోనే ప్రజలు బుద్దిచెబుతారన్నారు. వచ్చే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో 100కు పైగా స్థానాలు బీఆర్ఎస్ గెలవడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అనతరం 27న జరిగే చలో వరంగల్ సభకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి డివిజన్ అధ్యక్షుడు సంతోష్, ప్రభాకర్, లక్ష్మీనారాయణ, అభిలాష్‌రావు, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో..

బాలానగర్, ఏప్రిల్ 17(ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్‌గా 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా 27న వరంగల్లులో నిర్వహిస్తున్న బీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలని కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గురువారం ఉదయం సాయినగర్‌లోని తన నివాసంలో కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేసి వారికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ప్రతీ కార్యకర్త కేసీఆర్ అభిమానులను వెంటబెట్టుకు రావాలన్నారు. అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రజలకు చేస్తున్నదేంటనే విషయాన్ని కేసీఆర్ సభలో కూలంకుశంగా వివరిస్తారన్నారు. కేసీఆర్ ఏ కార్యక్రమం చేపట్టినా పోరుగడ్డ ఓరుగల్లు నుంచి ప్రారంభించి విజయం సాధిస్తారన్నారు. రజతోత్సవ బహిరంగ సభకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో హాజరై తెలంగాణ అభిమానాన్ని చాటాలని ఆయన సూచించారు.

కార్పొరేటర్ సబీహా బేగం ఆధ్వర్యంలో..

అల్లాపూర్, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): ఏప్రిల్ 27 నుంచి వరంగల్‌లో జరగనున్న బీఆర్ఎస్ సభకు పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలివచ్చి జయప్రదం చేయాలని అల్లాపూర్ కార్పొరేటర్ సబీహా బేగం పిలుపునిచ్చారు. గత ప్రభుత్వ హయాంలో అల్లాపూర్‌ను ఏ విధంగా అభివృద్ధి చేసుకున్నామో ప్రజలకు వివరిస్తూ జన సమీకరణ చేయాలని సూచించారు. కార్యక్రమంలో నాగుల సత్యం, పిల్లి తిరుపతి, లింగాల ఐలయ్య, వీరారెడ్డి, బొల్లు శ్రీనివాస్ రావు, రవీందర్ రెడ్డి, సూర్యచంద్ర, లక్ష్మి పాల్గొన్నారు.



చలో వరంగల్ సభ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ తదితరులు



కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి



సభ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ సబీహా బేగం

గాజులరామారం సర్కిల్‌లో.. యువ వికాసానికి 1650 దరఖాస్తులు

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు రాజీవ్ యువ వికాసం స్కీంను తీసుకొచ్చింది. నిరుద్యోగ యువతీ, యువకులు తమ నైపుణ్యానికి సరిపోయే స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకుని ఆర్థిక సాయం కోసం ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకునే వెసులు బాటు కల్పించిన విషయం తెలిసిందే. అర్హులను గుర్తించేందుకు దరఖాస్తులను స్వీకరిస్తోంది. మొదటగా కుల, ఆదాయ, నివాస, ఇతర ధ్రువపత్రాలను జతపరిచి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం షరతు పెట్టింది. అయితే తహసీల్దార్ కార్యాలయాలలో ధృవపత్రాల జారీకి సమయం లేకపోవడంతో పాటు సర్వర్‌లు మొరాయించడంతో కేవలం, కుల ధృవపత్రం, రేషన్ కార్డు, ఆధార్‌కార్డును జత చేస్తే సరిపోతుందని ప్రభుత్వం ప్రకటించడంతో ఈనెల 14వ తేదీ వరకు యువత దరఖాస్తులు చేసుకున్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న తర్వాత దరఖాస్తు రసీదుతో పాటు పొందుపర్చిన ధృవపత్రాలను స్థానిక వార్డు కార్యాలయాలలో అందజేయాల్సి ఉండగా, ఇప్పటికే 90 శాతం మంది అందజేసినట్లు సమాచారం. ఇలా ఉండగా, గాజులరామారం సర్కిల్ పరిధిలో గాజులరామారం, జగద్గిరిగుట్ట, చింతల్, సూరారం డివిజన్లు ఉండగా, 14వ తేదీ వరకు 1650 దరఖాస్తులు వచ్చాయని అధికారులు వెల్లడించారు. వీటిలో షెడ్యూల్డ్ కులాల నుంచి 339, ఎస్టీల నుంచి 22, బీసీల నుంచి 949, మైనార్టీల నుంచి 222, ఈబీసీల నుంచి 118 దరఖాస్తులు వచ్చాయి.

వార్డు ఆఫీసుల్లో అందజేయాలి

యువతీ, యువకుల నుంచి వచ్చిన దరఖాస్తుల వివరాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారు ధృవపత్రాలను జతచేసి వార్డు ఆఫీసుల్లో అందజేయాలి.

- మల్లారెడ్డి, గాజులరామారం సర్కిల్ ఉప కమిషనర్



అక్రమ నిర్మాణాన్ని ప్రొక్లెయినర్‌తో కూల్చివేస్తున్న దృశ్యం

అక్రమ నిర్మాణాల కూల్చివేత

నిజాంపేట్, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి) : బాచుపల్లి మండల పరిధి నిజాంపేట్, బాచుపల్లి ప్రాంతాల్లోని ప్రభుత్వ భూముల్లో వెలిసిన అక్రమ నిర్మాణాలపై బాచుపల్లి రెవెన్యూ అధికారులు కొరడా ఝులిపించారు. నిజాంపేట్ సర్వే నెంబర్ 348, 191, సైదప్ప కాలనీ, బాచుపల్లి సర్వే నెంబర్ 293లో వెలిసిన గదులను తహసీల్దార్ పూల్‌సింగ్ ఆదేశాలతో జేసీబీ సహాయంతో గురువారం నేలమట్టం చేశారు. అక్రమ నిర్మాణాలను చేపట్టిన వారిపై భూకబ్జా కేసులు నమోదు చేయిస్తానని తహసీల్దార్ హెచ్చరించారు.



బాపూనగర్‌లో గుంతలుపడిన రోడ్డు

గుంతలను పూడ్చండి

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ సర్కిల్ బాపూనగర్ రోడ్ నెంబర్ 5 నుంచి పద్మానగర్ ఫేజ్-2కు వెళ్లే రోడ్డు పూర్తిగా శిథిలమైంది. రెండు కాలనీల సరిహద్దు చౌరస్తాలో గుంతలుగా మారి రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోంది. కొందరు వాహనదారులు ఆ గుంతల వల్ల ప్రమాదాలకు గురవుతున్నారని కాలనీ వాసులు చెప్తున్నారు. ఇలాంటి పనులను సత్వరమే చేపట్టేందుకు జీహెచ్‌ఎంసీ అధికారులు ఏర్పాటు చేసిన తక్షణ మరమ్మతుల బృందం పట్టించుకోక పోవడం వల్లే ఇలాంటి పరిస్థితులు ఎదురవుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి గుంతలను పూడ్చి ప్రమాదాలను అరికట్టాలని వేడుకుంటున్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

- యూఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు చంద్రకాంత్

షాపూర్‌నగర్, ఏప్రిల్ 17(ఆంధ్రజ్యోతి): ఇంజనీరింగ్ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ డబ్బులు విడుదల చేయకపోవడంతో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారని యూఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు ఎం. చంద్రకాంత్ ఆవేదన వ్యక్తం చేశారు. షాపూర్‌నగర్‌లోని యూఎస్ఎఫ్ఐ కార్యాలయంలో గురువారం ఆయన మాట్లాడుతూ, ఇంజనీరింగ్ విద్యార్థులు కాలేజీల్లో చేరి నాలుగేళ్లు అవుతున్నా గత ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కాలేజీలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ చేయకపోవడంతో కాలేజీ యాజమాన్యాలు విద్యార్థులను ఫీజు చెల్లించమని ఒత్తిడి చేస్తుండటంతో విద్యార్థులు ఆందోళన చెందుతున్నా రన్నారు. ఒక వేళ ప్రభుత్వం ఫీజు చెల్లించపోతే నాలుగేళ్ల ఫీజు మొత్తం విద్యార్థులే చెల్లించాలని కాలేజీ యాజమాన్యలు అంటుండటంతో విద్యార్థుల తల్లిదండ్రులు లక్షల్లో ఫీజులు ఎలా చెల్లించాలని ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ డబ్బులు చెల్లించాలని చంద్రకాంత్ కోరారు.

జనావాసాల మధ్య రసాయన వ్యర్థాల డంపింగ్



ఖాళీ స్థలంలో డంపింగ్ చేసిన రసాయన వ్యర్థాలు

షాపూర్‌నగర్, ఏప్రిల్ 17 (ఆంధ్ర జ్యోతి): జనావాసాల మధ్య రసాయన వ్యర్థాలు, చెత్త పేరుకుపోవడంతో స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సూరారం డివిజన్ నెహ్రూనగర్, జీడిమెట్ల పారిశ్రామిక వాడకు ఆనుకొని ఉన్న ఖాళీ స్థలంలో కొందరు రసాయన వ్యర్థాలను డంపింగ్ చేస్తున్నారు. ఎదురుగా ఉన్న పార్కు ముందు చెత్తను పోస్తున్నారు. రసాయన వ్యర్థాల నుంచి వస్తున్న ఘాటైన వాసనతో పాటు చెత్త కారణంగా తమ ఆరోగ్యం దిబ్బ తింటుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జనావాసాల మధ్య రసాయన వ్యర్థాలను ఎవ్వరూ డంపింగ్ చేయకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. పేరుకుపోయిన చెత్తతో పాటు రసాయన వ్యర్థాలను తొలగింప చేయాలని ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వ్యర్థాలతో పాటు చెత్త తొలగింపునకు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

రోడ్డుపై మురుగు పరుగు



రహదారిపై పారుతున్న మురుగు

పేట్‌బషీరాబాద్, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): రోడ్డుపై మురుగు నీరు పారుతుండంతో భక్తులు, పాదచారులు ఇబ్బంది పడుతున్నారు. జీడిమెట్ల డివిజన్‌లోని వెన్నెల గడ్డ అపోలో ఫార్మసీ మూలమలుపు వద్ద గల మ్యాన్‌హోల్ నుంచి మురుగునీరు పొంగి రాఘవేంద్ర కాలనీకి చేరి రోడ్డుపై పారుతోంది. దీంతో మార్గంలో నిత్యం మూడుగుళ్ల ఆలయానికి వెళ్లే భక్తులతో పాటు వివిధ పనులపై నడిచి వెళ్లే పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎగసి వస్తున్న దుర్వాసనను భరించలేక ముక్కు మూసుకొని అక్కడి నుంచి వేగంగా వెళ్లాల్సి వస్తోందని, సమస్యను జలమండలి అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పరిష్కరించడం లేదని స్థానికులు వాపోతున్నారు.

ఎట్టకేలకు సీసీ రోడ్డు నిర్మాణానికి శ్రీకారం

- భగత్‌సింగ్‌నగర్‌లో చేపట్టిన అధికారులు
- 'ఆంధ్రజ్యోతి'కి బస్తీవాసుల కృతజ్ఞతలు
- డ్రైనేజీ పైప్‌లైన్ మార్చకుండానే వేస్తున్నారని స్థానికుల ఆరోపణ



సీసీ వేసేందుకు చదును చేసిన భగత్‌సింగ్‌నగర్‌లోని రోడ్డు

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): గాజులరామారం సర్కిల్ చింతల్ డివిజన్ పరిధిలో బలహీన వర్గాల కాలనీల్లో మొదటగా గుర్తొచ్చేది భగత్‌సింగ్‌నగర్. ఈ బస్తీ ఆవిర్భవించి దశాబ్దాలు పూర్తి చేసుకుంది. ఇక్కడ కనీస మౌలిక వసతులు కల్పించడంలో అధికారులు, పాలకులు సవతితల్లి ప్రేమ చూపిస్తున్నారనడంలో సందేహం లేదు. ఈ బస్తీలో ప్రధాన సమస్యలు అంతర్గత రహదారులు, భూగర్భ డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణ పనులు. రెండు దశాబ్దాల క్రితం ఉమ్మడి కుత్బుల్లాపూర్ మున్సిపాలిటీగా ఉన్న సమయంలో వేసిన సీసీ రోడ్లే నేటికీ దిక్కుగా మారాయి. అక్కడక్కడా గుంతలమయమైన రోడ్లు, శిథిలమైన మ్యాన్‌హోళ్లు దర్శనమిస్తున్నాయి.

ఆంధ్రజ్యోతి వరుస కథనాలతో..

'బలహీన వర్గాల కాలనీలో మౌలిక వసతులు కరువు', 'అధ్వానంగా అంతర్గత రహదారులు', 'శిథిలమైన భూగర్భ డ్రైనేజీ మ్యాన్‌హోళ్లు', 'అస్తవ్యస్తంగా మారిన పారిశుధ్యం' అనే శీర్షికలతో ఆంధ్రజ్యోతి వరుస కథనాలను ప్రచురించడంతో సంబంధిత అధికారులు స్పందించారు. ఎట్టకేలకు భగత్‌సింగ్‌నగర్ చికెన్ మార్కెట్ రోడ్డును అభివృద్ధి చేసేందుకు శ్రీకారం చుట్టారు. సుమారుగా 450 మీటర్ల పొడవులో 22.9 అడుగుల వెడల్పులో రోడ్డును వేయనున్నారు. ఇందు కోసం అధికారులు రూ.65 లక్షలతో ప్రతిపాదనలు రూపొందించగా... కాంట్రాక్టర్ రూ.55 లక్షల వరకు టెండర్లను దక్కించుకున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. రోడ్డును వేసేందుకు పాత రోడ్డును తవ్వేస్తూ కొత్త రోడ్డును వేసేందుకు చదును చేస్తు న్నారు. సమస్యను పరిష్కరించేందుకు కృషి చేసిన ఆంధ్రజ్యోతి కి బస్తీ వాసులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

ప్రణాళిక లేకుండానే..

భగత్‌సింగ్‌నగర్ వాసులు సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న సీసీ రోడ్డు పనులు ప్రారంభం రావడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇంత వరకు బాగానే ఉన్నప్పటికీ సంబంధిత అధికారుల్లో సమన్వయం లేకుండా పనులు చేయిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. ఎన్నో సంవత్సరాల క్రితం అప్పటి జనాభాకు అనుగుణంగా వేసిన తక్కువ సైజ్ భూగర్భ డ్రైనేజీ పైప్‌లైన్‌ను అలాగే ఉంచి, దాని పైనుంచి సీసీ రోడ్డు వేస్తున్నారని స్థానికులు వాపోతున్నారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు వందల సంఖ్యలో నిర్మాణాలు, వేల సంఖ్యలో జనాభా పెరిగిందని, ఇప్పుడు డ్రైనేజీ పైప్‌లైన్ల సామర్థ్యాన్ని పెంచకుండా సీసీ రోడ్డు వేయడం వల్ల పాత డ్రైనేజీ లైన్ సరిపోక అవస్థలు తప్పవని పలువురు అభిప్రాయపడుతున్నారు. రోడ్డు వేసిన కొన్నాళ్లకే పాత డ్రైనేజీ లైన్ శిథిలమైతే కొత్త సీసీ రోడ్డును కూడా తవ్వాల్సి వస్తుందని, ఇలా చేయడం వల్ల లక్షలాది రూపాయల ప్రజాధనం వృథా అవుతుందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు.

డ్రైనేజీ లైన్ వేసిన తర్వాత రోడ్డు వేయాలి



ఎన్నో సంవత్సరాల క్రితం వేసిన భూగర్భ డ్రైనేజీ పైప్‌లైన్ ప్రస్తుతం పాడుబడిపోయింది. ముందుగా కొత్త డ్రైనేజీ లైన్ వేసిన తర్వాత సీసీ రోడ్డు వేస్తే బాగుంటుంది. లేని పక్షంలో మరో సంవత్సరంలో పాత డ్రైనేజీ లైన్ పాడవడంతో కొత్త రోడ్డును తవ్వుకోవాల్సిన పరిస్థితి వస్తుంది. ప్రణాళిక లేకుండా పనులు చేస్తే లక్షలాది రూపాయల ప్రజాధనం మట్టిలో పోసి నట్లే. సంబంధిత ఉన్నతాధికారులు ఈ విషయంపై ఆలోచించాలని కోరుతున్నా.

-ఆదిత్య, స్థానికుడు

రాష్ట్రంలో బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయం

- రజతోత్సవ సభ సన్నాహక సమావేశంలో ఎమ్మెల్యే వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

దుండిగల్, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి) : ఎన్నికలు ఎప్పుడొచ్చినా తెలంగాణలో గులాబీ జెండా ఎగరడం ఖాయమని బీఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. ఈనెల 27న వరంగల్‌లో జరిగే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ సన్నాహక సమావేశం గురువారం గండిమైసమ్మ చౌరస్తాలోని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. సమావేశానికి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీతో పాటు పార్లమెంట్ నియోజకవర్గం ఇన్‌చార్జి రాగిడి లక్ష్మారెడ్డి హాజరై చలో వరంగల్ సభ విజయవంతంపై ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పార్టీ అధినేత కేసీఆర్ రాష్ట్రాన్ని సాధించిన పదేళ్ల కాలంలోనే తెలంగాణను బంగారు మయం చేశారని అన్నారు. స్వల్ప ఓటు శాతం తేడాతో బీఆర్ఎస్ అధికారాన్ని కోల్పోగా, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ 16 నెలల్లో ప్రజలకు చేసిందేమీలేక రాజ్యాంగం ముసుగులో రాజకీయ పబ్బం గడుపుకుంటోందని ఆరోపించారు. అసలు రాజ్యాంగంలో ఏమేమి ఉంటాయో తెలియని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు రాజ్యాంగాన్ని పట్టుకుని తిరుగుతున్నారని ఎద్దేవా చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 16 నెలల్లో ఏం కోల్పోయారో ప్రజలకు అర్థమైందని, ఎప్పుడు ఎన్నికలు జరిగినా కాంగ్రెస్‌ను చిత్తు చిత్తుగా ఓడించేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. చలో వరంగల్ పేరుతో నిర్వహిస్తున్న రజతోత్సవ వేడుకలకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బస్సుల్లో కుత్బుల్లాపూర్ నుంచి ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలి వెళ్లి కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో పార్టీ పటిష్టత, క్యాడర్ సత్తాను తెలియజేయాలని కోరారు. సమావేశంలో జీహెచ్‌ఎంసీ కార్పొరేషన్, నిజాంపేట కార్పొరేషన్, దుండిగల్, కొంపల్లి మున్సిపాలిటీలకు చెందిన ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీల అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, ప్యాక్స్ డైరెక్టర్లు, అనుబంధ సంఘాల నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జీతేఫిర్ దర్గా ఉర్సులో పాల్గొన్న ఎమ్మెల్యే

నిజాంపేట్, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): మత సామరస్యానికి ఉర్సు ఉత్సవాలు ప్రతీకగా నిలుస్తాయని, ఇక్కడ జరిగే వేడుకల్లో కుల, మతాలకు అతీతంగా పాల్గొనడం ఆనవాయితీ అని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. నిజాంపేట కార్పొరేషన్ బాచుపల్లిలోని జీతేఫిర్ దర్గాలో నిర్వహించిన ఉర్సు ఉత్సవాలకు గురువారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి రాగిడి లక్ష్మారెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై దర్గాలో చాదర్‌ను సమర్పించారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్లు కాసాని సుధాకర్, బాలాజీ నాయక్, మాజీ కో ఆప్షన్ సభ్యుడు, మసీద్ కమిటీ ప్రధాన కార్యదర్శి సలీం, కమిటీ అధ్యక్షుడు నీర్ ఫరూఖ్ అలీ, ఉపాధ్యక్షుడు సయ్యద్ అక్బర్, మహ్మద్ ఖాజా, పాషా, చంద్రగిరి సతీష్, ప్రవీణ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

లాల్ సాహెబ్‌గూడలాల్‌లో..

గాజులరామారం, ఏప్రిల్ 17(ఆంధ్రజ్యోతి): గాజులరామారం డివిజన్ లాల్ సాహెబ్‌గూడ ఫేజ్-2లో సైలాన్‌బాబా దర్గా ఉర్సు ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరైన ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్ యాదవ్, విజయ్ రామ్‌రెడ్డి, మద్దెల సాయిబాబా, కస్తూరిబాలరాజ్, తెలంగాణ సాయి, మసూద్ ,రసూల్, మౌలానా తదితరులు పాల్గొన్నారు.



చెత్తను తొలగించి డస్ట్‌బిన్‌లను ఏర్పాటు చేసిన పారిశుధ్య సిబ్బంది

చెత్త కుప్పల తొలగింపు

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధి బాపూనగర్‌లోని మిలిటరీ గోడ రోడ్డు పక్కన చెత్త కుప్పలు పేరుకుపోవడంతో పందులు సంచరిస్తూ దుర్వాసన వస్తోంది. 'కుత్బుల్లాపూర్‌లో అధ్వానంగా పారిశుధ్యం' అనే శీర్షికన ఆంధ్రజ్యోతిలో ఈనెల 14వ తేదీన ప్రచురితమైన కథనానికి జీహెచ్‌ఎంసీ అధికారులు స్పందించారు. ఉప కమిషనర్ నర్సింహ సంబంధిత అధికారులు, సిబ్బందితో స్వయంగా కాలనీలో పర్యటించి సమస్యను పరిశీలించారు. తక్షణమే చెత్తను తొలగించడంతో పాటు అక్కడ డస్ట్ బిన్‌లను ఏర్పాటు చేయించారు. ప్రజలు చెత్తను బహిరంగ ప్రదేశాల్లో కాకుండా డస్ట్ బిన్‌ల్లోమాత్రమే వేయాలని సూచించారు. సమస్యను పరిష్కరించేందుకు సహకరించిన 'ఆంధ్రజ్యోతి'కి స్థానికులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

లో ప్రెషర్ సరఫరాతో తాగునీటి కటకట!

- సమస్య పరిష్కారంపై అధికారుల నిర్లక్ష్యం
- నీటి కోసం అవస్థలు పడుతున్న గాజులరామారం, సూరారం డివిజన్ల వాసులు

షాపూర్‌నగర్, ఏప్రిల్ 17(ఆంధ్రజ్యోతి): కొన్ని కాలనీల్లో నీరు పుష్కలంగా వస్తుంటే.. మరికొన్ని కాలనీల్లో లోప్రెషర్ కారణంగా వేసవిలో చుక్కనీరు దొరకని దుస్థితి నెలకొంది. వేసవి కాలం కావడంతో పలు కాలనీలు, బస్తీల్లో తాగునీటి కోసం జనం తంటాలు పడుతున్నారు. అధికారులు, లైన్‌మెన్ల నిర్వాకం వల్ల ప్రజలకు నీరు అందని ద్రాక్షాలా మారింది. గాజులరామారం, సూరారం డివిజన్లలో నల్లా నీటిని సరఫరా చేసేటప్పుడు లైన్‌మెన్లు ప్రెషర్‌తో వదలకపోవడంతో ఎత్తులో ప్రాంతాలకు నీరు సరఫరా కావడం లేదని స్థానికులు వాపోతున్నారు. హెచ్‌ఏఎల్ కాలనీ, మార్కండేయ కాలనీ, నెహ్రూ నగర్, కళావతినగర్, న్యూషాపూర్‌నగర్, సంజయ్‌గాంధీనగర్ తదితర ప్రాంతాల్లో లోప్రెషర్ ప్రజలను పట్టిపీడిస్తోంది. హెచ్‌ఏఎల్ ఈస్ట్‌కాలనీలో ఒకటి నుంచి ఐదవ గల్లీలకు నీటి సరఫరా ఒకసారి, ఆరు, ఏడు గల్లీలకు మరోసారి విడుస్తున్నారు. ముందు రోడ్లకు నీరు సరఫరా బాగానే వస్తున్నా, ఆరు, ఏడు గల్లీలు మెరక ప్రాంతంలో ఉండటంతో నీరు సరిగా రావడం లేదని ఆ గల్లీల వారు వాపోతున్నారు. పైగల్లీలకు నీరు విడిచేటప్పుడు కింది గల్లీలకు పోయే వాల్‌ను బంద్ చేయకుండానే నీరు విడవడంతో తమకు తాగడానికి కూడా నీరు రావడం లేదని ఆరు, ఏడు గల్లీల వారు వాపోతున్నారు. ఈ సమస్యను షాపూర్‌నగర్ జలమండలి మేనేజీర్ దృష్టికి తీసుకెళ్తే నీరు సక్రమంగా వచ్చేలే చూస్తామంటున్నారే తప్పా ఆ దిశగా చర్యలు చేపట్టడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

ప్రమాదకరంగా నాలా స్లాబ్



పేట్‌బషీరాబాద్‌లోని దండమూడి ఎన్‌క్లేవ్ సమీపంలో వరద నీటి నాలా స్లాబ్ పగిలిపోయింది. దీంతో ఆ ప్రాంతం వాటర్ బాటిళ్లు, చెత్తతో నిండిపోయి ఉంది. స్లాబ్ పగిలిపోవడంతో నాలాపై నడిచి వెళ్లేవారు ప్రమాదవశాత్తూ అందులో పడిపోయే అవకాశం ఉంది. ఇప్పటికైనా అధికారులు పగిలిన నాలా స్లాబ్‌కు మరమ్మతు చేయించాలని స్థానికులు కోరుతున్నారు.

- (పేట్‌బషీరాబాద్, ఆంధ్రజ్యోతి)

'ఏఐటీయూసీ సమావేశాన్ని విజయవంతం చేయండి'

జీడిమెట్ల,ఏప్రిల్17(ఆంధ్రజ్యోతి): ఏఐటీయూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కౌన్సిల్ సమావేశం ఈనెల 19వతేదీ శనివారం షాపూర్‌నగర్ పొట్లూరి నాగేశ్వరరావు భవన్‌లో నిర్వహించనున్నట్టు సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఉమామహేష్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు స్వామి, కార్యదర్శి శ్రీనివాస్‌లు తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం హాజరవుతారని తెలిపారు. కావున నియోజకవర్గంలోని అన్ని రంగాల కార్మికులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. మధ్యాహ్నం 2 గంటలకు షాపూర్‌నగర్, సాయంత్రం జగద్గిరిగుట్టలో జరిగే కార్యక్రమాల్లో సత్యం పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గం ఏఐటీయూసీ అధ్యక్షుడు హరినాథ్‌రావు, నాయకులు పాల్గొన్నారు.



ధర్నాకు వెళ్తున్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్, నాయకులు, కార్యకర్తలు



నిజాంపేట కార్పొరేషన్ నుంచి ధర్నాకు వెళ్తున్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు

ధర్నాకు తరలివెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు

దుండిగల్, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): నగరంలోని ఈడీ కార్యాలయం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ధర్నాకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుంచి ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకులు సోనియాగాంధీ, రాహుల్ గాంధీలపై ప్రధాని మోదీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వం ఈడీ పేరిట రాజకీయ కక్ష సాధింపునకు పాల్పా డుతోందని ఆరోపిస్తూ టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి ఆదేశాల మేరకు ధర్నాకు భారీగా తరలివెళ్లారు. ధర్నాకు వెళ్లిన వారిలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కొలన్ శ్రీనివాస్‌రెడ్డి, ఎస్ఎంసీ అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి, మేడ్చల్ గ్రంథాలయ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, దుండిగల్ మున్సిపల్ మైనార్టీ అధ్యక్షుడు మహ్మద్ అక్బర్, కాంగ్రెస్ నాయకులు, బ్లాక్‌ల అధ్యక్షులు, డివిజన్‌ల నాయకులు, మహిళా నాయకులు పెద్ద సంఖ్యలో ధర్నాలో పాల్గొన్నారు.

బిల్లులు రాక 'భోజనం' నిర్వాహకుల అవస్థలు

- 8 నెలలుగా కోడిగుడ్ల బిల్లులు, 3 నెలలుగా వేతనాలు చెల్లించని ప్రభుత్వం
- ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిర్వాహకులు
- త్వరగా చెల్లించాలని వేడుకోలు

పేట్‌బషీరాబాద్, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మధ్యాహ్నం భోజనంలో పౌష్టికాహారం అందిస్తున్నామని చెబుతున్న ప్రభుత్వం భోజన నిర్వాహకులకు మాత్రం సక్రమంగా బిల్లులు చెల్లించడం లేదు. 8 నెలలుగా నిర్వాహకులకు కోడి గుడ్ల బిల్లులు, 3 నెలలుగా వేతనాలు చెల్లించకపోవడంతో భోజన నిర్వాహకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

108 స్కూళ్లు.. 25 వేల మంది స్టూడెంట్స్..

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని మూడు మండలాలు.. బాచుపల్లి, దుండిగల్ గండిమైసమ్మ, కుత్బుల్లాపూర్‌ల్లో 108 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. వీటిలో 25 వేల మంది చిన్నారులు చదువు కుంటున్నారు. వీరికి మధ్యాహ్న భోజనం అందించే ఏజన్సీలు, మహిళా సంఘాలు మెనూ ప్రకారం భోజనాన్ని వండి పెడుతున్నాయి. వారంలో పప్పు దినుసులు, కూర గాయలతో పాటు మూడు రోజులు కోడి గుడ్లను అందిస్తున్నారు. కూరగాయలు, ఒక కోడి గుడ్డుకు ఏడు రూపాయలు చెల్లించి విద్యార్థులకు వడ్డిస్తున్నారు. ఈ నేపథ్యంలో కొన్ని నెలలుగా గుడ్ల బిల్లులురాక నిర్వాహకులు ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్నారు. జనవరి, ఫిబ్రవరి, మార్చి నెలలకు రూ. 2 వేల చొప్పున గౌరవ వేతనం అందలేని వంట చేసేవారు తెలిపారు.

ఇబ్బందులు పడుతున్నాం

పెరుగుతున్న కూరగాయల ధరలు, దీనికి తోడు గుడ్ల బిల్లులు రాక ఇబ్బందులు పడుతున్నాం. మూడు నెలలుగా మాకు గౌరవ వేతనాలు రావడం లేదు. పెరిగిన ధరలతో విద్యార్థులకు మెనూ ప్రకారం క్రమం తప్పకుండా భోజనం అందిస్తున్నాం. మాకు వెంటనే బిల్లులు చెల్లించాలి.

-రాణి, మధ్యాహ్న భోజన నిర్వాహకురాలు

రెండు, మూడు రోజుల్లో అందుతాయి



రెండు, మూడు రోజుల్లో బిల్లులు చెల్లిస్తాం. బిల్లులను ఎప్పుడో ఎస్‌టీఓ ఆఫీసుకు పంపించాం. మావద్ద పెంగింగ్ బిల్లులు లేవు. బిల్లులు త్వరలోనే అందుతాయి.

- ఎస్ఈఓ జమినీకుమారి, కుత్బుల్లాపూర్ మండలం

విద్యుత్ వృథాను అరికట్టాలి

షాపూర్‌నగర్, ఏప్రిల్ 17(ఆంధ్రజ్యోతి): విద్యుత్ అధికారులు, లైన్‌మెన్ల నిర్లక్ష్యంతో రాత్రులు వెలగాల్సిన వీధిలైట్లు పగలు రెండు గంటల వరకు వెలగడంతో ఎంతో విద్యుత్ వృథా అవుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. గాజులరామారం డివిజన్ హెచ్‌ఏఎల్‌కాలనీ మూడు నుంచి 6వ లైను వరకు వీధి దీపాలు పగలుకూడా వెలగడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్‌ను వృథా చేస్తున్న అధికారులు ప్రజలపై అధిక విద్యుత్ చార్జీలు మోపుతూ ఇటు ప్రభుత్వానికి, ప్రజలకు నష్టం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా విద్యుత్ వృథాను అరికట్టాలని కోరుతున్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని గేదెలకు తీవ్రగాయాలు

నిజాంపేట్, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి) : రోడ్డు పక్కనే పోతున్న గేదెలను గుర్తు తెలియని వాహనం ఢీట్టడంతో తీవ్రగాయాలకు గురయ్యాయి. బాచుపల్లి మండల కేంద్రం ఎస్‌వీఎస్ గ్రాండ్ హోటల్ సమీపంలో గురువారం రెండు గేదెలు మేతకు వెళ్తుండగా వెనుక నుంచి వేగంగా దూసుకొచ్చిన గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. దీంతో గేదెలు తీవ్రగాయాలకు గురై రోడ్డు పక్కన అరుస్తుండగా గమనించిన స్థానికులు యజమానులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న యజమానులు వాటిని పశువైద్యశాలకు చికిత్స కోసం తరలించారు.


వెస్ట్ జోన్ కమిషనర్ ఉపేందర్ రెడ్డికి అవార్డు అందజేస్తున్న కమిషనర్ ఇలంబరిది

శేరిలింగంపల్లి సర్కిల్ అధికారులకు కమిషనర్ సన్మానం

గచ్చిబౌలి, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): 2024-25 ఆర్థిక సంవత్సరంలో శేరిలింగంపల్లి సర్కిల్ అత్యధికంగా ఆస్తిపన్ను వసూలు చేసి మొదటి స్థానంలో నిలవడంతో నగర కమిషనర్ ఇలంబరిది సర్కిల్ అధికారులను అభినందించారు. వరుసగా మూడవ ఏడాది ప్రథమ స్థానంలో నిలిచిన నేపథ్యంలో సిబ్బందికి అవార్డులు అందించి సన్మానించారు. రాబోయే రోజుల్లోనూ ఇదే స్థాయిలో పన్ను వసూలు చేయాలని అధికారులకు సూచించారు. శేరలింగంపల్లి, పటాన్‌చెరువు సర్కిల్స్ అధికారులు, సిబ్బంది, రెవెన్యూ అధికారులు, బిల్ కలెక్టర్లు, ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్లను ప్రత్యేకంగా అభినందించారు. కాగా, శేరిలింగంపల్లి లక్ష్యం రూ.286 కోట్లు కాగా.. రూ.288.13 కోట్ల పన్ను వసూలైంది. జోనల్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్లు కష్టపడడం వల్లే మంచి ఫలితాలు సాధించారని, ఇతర సర్కిళ్ల అధికారులు సైతం ఇలానే పనిచేయాలని కమిషనర్ సూచించారు.

సెలవులకు ఊరెళ్తే జాగ్రత్తలు తీసుకోండి

- చందానగర్ సీఐ సుంకరి విజయ్


సీఐ విజయ్

ఖేల్‌కాలనీ, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): మరికొద్ది రోజుల్లో పాఠశాలలకు సెలవులు ఇవ్వనున్న నేపథ్యంలో పుణ్యక్షేత్రాలు, ఊళ్లకు వెళ్లేవారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చందానగర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సుంకరి విజయ్ సూచించారు. ఇళ్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, సమీపంలోని పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలన్నారు. ఇరుగుపొరుగు వారికి సమాచారం ఇచ్చి ఇంటిపై నిత్యం నిఘా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. విలువైన వస్తువులు, ఆభరణాలకు భద్రత ఉండేలా చూసుకోవాలని, లాకర్లలో పెట్టుకుంటే మంచిదని ఆయన సలహా ఇచ్చారు. గ్రామాలకు, దూర ప్రాంతాలకు వాహనాల్లో వెళ్లేవారు మద్యం తాగి వాహనాలను నడపొద్దని సూచించిన ఆయన.. సరదా కంటే జీవితం ముఖ్యమన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. మద్యం తాగి వాహనాలు నడపడం ద్వారా తాము ఇబ్బందులు పడడంతో పాటు ఎదుటి వారిని సైతం ప్రమాదాల బారిన పడేలా చేస్తారన్నారు. నిబంధనలు పాటిస్తూ ప్రయాణాలు చేస్తే అందరికీ మంచి జరుగుతుందని సీఐ విజయ్ సూచించారు.


సమావేశంలో మాట్లాడుతున్న మాజీ కార్పొరేటర్ సాయిబాబా

బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

రాయదుర్గం, ఏప్రిల్ 17(ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేసేందుకు కార్యకర్తలు కృషి చేయాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా కోరారు. గురువారం గచ్చిబౌలి డివిజన్ ముఖ్య నాయకుల సమావేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ.. ఈ నెల 27న వరంగల్‌లో జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభకు పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని సూచించారు. 25ఏళ్ల పార్టీ గొప్పతనాన్ని ప్రజలకు తెలియజేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.


ముస్లింలతో కలిసి గంధం మహోత్సవంలో పాల్గొన్న వెంకటేష్‌గౌడ్

ఘనంగా గంధం మహోత్సవం

హైదర్‌నగర్, ఏప్రిల్ 17(ఆంధ్రజ్యోతి): బాచుపల్లిలో ఉన్న హజ్రత్ జితే పీర్ దర్గా గంధ మహోత్సవం సందర్భంగా ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎన్టీఆర్‌నగర్, కేటీఆర్‌నగర్ కాలనీల నుంచి బుధవారం రాత్రి చాదర్ సమర్పించే కార్యక్రమానికి ర్యాలీగా తరలివెళ్లారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ముస్లింలతో కలిసి ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాండల్ షరీఫ్ ఉత్సవాలకు వెళ్తున్న ముస్లింలకు కార్పొరేటర్ శుభాకాంక్షలు తెలిపారు.

రోడ్డుకు మరమ్మతులు చేయాలని వినతి

ఆల్విన్‌కాలనీ డివిజన్ వెంకట పాపయ్యనగర్‌లోని రోడ్డు నంబర్ 1లో ఇటీవల డ్రైనేజీ పనులు పూర్తయ్యాయని, సీసీ రోడ్డు ప్యాచ్‌వర్క్ పూర్తి చేయాలని స్థానికులు గురువారం కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. స్పందించిన కార్పొరేటర్ అధికారులతో మాట్లాడి పనులు పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, షౌకత్ అలీ మున్నా తదితరులు పాల్గొన్నారు.


పాఠశాలను పరిశీలిస్తున్న బీజేపీ నాయకులు

పాఠశాల భవనానికి మరమ్మతులు చేయాలి

హైదర్‌నగర్, ఏప్రిల్ 17(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే విద్యకు ప్రాధాన్యత కల్పిస్తామని చెప్పిన నాయకులు విద్యార్థులకు కనీస వసతులు కల్పించడంలో విఫలమయ్యారని బీజేపీ నాయకులు ఆరోపించారు. బీజేపీ చలో బస్తీ కార్యక్రమంలో భాగంగా గురువారం వివేకానందనగర్ వెంకటేశ్వరనగర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 30ఏళ్ల క్రితం నిర్మించిన భవనం కావడంతో వర్షానికి క్లాసు రూంలో నీరు చేరి విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులకు ఈ విషయం తెలిసినా పట్టన్నట్లు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మరమ్మతులు చేయించాలని, లేదంటే పార్టీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో వివేకానందనగర్ డివిజన్ అధ్యక్షుడు వంశీరెడ్డి, నాయకులు రవీందర్‌రావు, గోపాల్‌రావు, వేణు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అధ్వాన రోడ్లతో అవస్థలు

- పట్టించుకోని అధికారులు
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు

ఖేల్‌కాలనీ, ఏప్రిల్ 17(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు, కార్మికులు, ఉద్యోగుల రాకపోకలతో నిత్యం రద్దీగా ఉండే బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్-విద్యుత్‌నగర్ ప్రధాన రహదారి ప్రమాదకరంగా మారింది. విద్యుత్‌నగర్ వెళ్లేందుకు ఇదొక్కటే ప్రధాన రహదారి కావడంతో


గుంతలమయంగా ఉన్న రోడ్డు

నిత్యం రద్దీగా ఉంటుంది. అయితే నూతన రోడ్ల నిర్మాణం, మరమ్మతులకు విద్యుత్‌నగర్ సొసైటీ సిద్ధంగా ఉన్నప్పటికీ రహదారి ప్రాంతం బీహెచ్ఈఎల్ పరిధిలో ఉండటంతో సంస్థ యాజమాన్యం అంగీకరించడం లేదు. దీంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రధాన రహదారులపై పెద్ద ఎత్తున గుంతలు ఏర్పడి ఏళ్లు గడుస్తున్నా టౌన్‌షిప్ ఎస్టేట్ అధికారులు మరమ్మతులు చేపట్టకపోవడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. టౌన్‌షిప్ పరిధిలోని పలు పాఠశాలల్లో చదివే విద్యార్థులు ఈ రహదారి నుంచే వెళ్లాల్సి రావడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

కార్మిక సంఘాల నాయకులపై విమర్శలు

కార్మిక సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తామని వాగ్దానాలు


అధ్వానంగా మారిన విద్యుత్ నగర్ వెళ్లే ప్రధాన రహదారి

ఇచ్చే కార్మిక సంఘాల నాయకులు స్థానిక సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమవుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. రాహదారి సమస్యలతో రాత్రి వేళల్లో పరిస్థితి మరింత ప్రమాదకరంగా ఉంటుందని, విద్యుత్ దీపాలు సైతం వెలగకపోవడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని చెబుతున్నారు. భెల్ పరిశ్రమలో పనిచేసే కార్మికులు, వివిధ పనులపై వచ్చే వారు ఈ రహదారి నుంచి వెళ్తూ ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గుంతలమయంగా మారిన రోడ్లకు మరమ్మతులు, అవసరమైన ప్రాంతాల్లో నూతన రోడ్ల నిర్మాణం చేపట్టాలని కార్మికులు, కాలనీవాసులు కోరుతున్నారు.

వర్షాకాలం లోపు పెండింగ్ పనులు పూర్తి చేయండి

- అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

గచ్చిబౌలి, ఏప్రిల్ 17(ఆంధ్రజ్యోతి): వర్షాకాలం లోపు నాలాల విస్తరణ, ఇతర పెండింగ్ అభివృద్ధి పనులను పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకకపూడి గాంధీ అధికారులను ఆదేశించారు. గురువారం శేరిలింగంపల్లి జోనల్ కార్యలయంలో కమిషనర్ ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో అధికారులతో సమీక్ష సమావేశం ర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ.. అధికారులంతా సమన్వయంతో పనిచేసి అభివృద్ధి పనులను పూర్తి చేయాలని సూచించారు. సీసీ రోడ్లు , డ్రైనేజీ తదితర పనులను త్వరగా పూర్తిచేయాలన్నారు. కొత్త పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. నియోజకవర్గంలో ప్రజల ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, అవసరమైతే ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ఫుట్‌పాత్ ఆక్రమణలను పూర్తిగా తొలగించాలని అధికారులను కోరారు. ప్రజలకు అసౌకర్యంగా ఉన్న ప్రాంతాల్లో తక్షణమే ఈ చర్యలు చేపట్టాలన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి పనుల కోసం ముఖ్యమంత్రిని కలిసి మాట్లాడతానని.. పెద్ద మొత్తంలో నిధులు రాబట్టేలా చూస్తానని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులు శంకర్, ఈఈ ప్రసాద్, ఈఈ ఇంద్రబాయి, డీఈ దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



జోనల్ కార్యలయంలో అధికారులతో సమావేశమైన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ


అంజయ్యనగర్‌లో పర్యటిస్తున్న బీజేపీ నాయకులు


స్మశానవాటికను పరిశీలిస్తున్న బీజేపీ నాయకులు

కొండాపూర్‌లో బీజేపీ నేతల బస్తీ బాట

గచ్చిబౌలి, ఏప్రిల్ 17(ఆంధ్రజ్యోతి): కొండాపూర్‌లో పారిశుధ్య వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని, ఓపెన్ డ్రైనేజీ పూర్తిగా నిండిపోయి ఉందని బీజేపీ నాయకులు అన్నారు. కొండాపూర్ డివిజన్ పరిధిలోని అంజయ్యనగర్, సిద్ధిఖీనగర్ వడ్డెర బస్తీలలో పరిస్థితులు దారుణంగా ఉన్నాయన్నారు. గురువారం శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నిర్వహించిన గావ్ చలో-బస్తీ చలో కార్యక్రమంలో భాగంగా బీజేపీ నాయకులు పలు ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక సమస్యలను ప్రజలు వారి దృష్టికి తీసుకువచ్చారు. ఓపెన్ నాలాలు అధ్వానంగా మారడంతో దోమల బెడద తీవ్రంగా ఉందని స్థానికులు చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో వసతులు కల్పించాలని కోరారు. అనంతరం బీజేపీ నాయకులు మాట్లాడుతూ.. దుర్వాసన భరించలేని స్థితిలో ఉందని, ముఖ్యంగా బస్తీలు అపరిశుభ్రతకు నిలయంగా మారాయన్నారు. కొన్ని ప్రాంతాల్లో వీధి దీపాలు లేవన్నారు. ఈ ప్రాంతాల్లో ఉన్న స్మశానవాటిక అధ్వానంగా ఉందని విచారం వ్యక్తం చేశారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలు నిరంతరం ప్రజల్లో ఉండి ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే ప్రయత్నం చేయాలని బీజేపీ రండారెడ్డి జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, శేరిలింగంపల్లి పార్టీ ఇన్‌చార్జి రవికుమార్ యాదవ్ సూచించారు. ఈ కార్యక్రమంలో రాజు భాస్కర్‌రెడ్డి, రాజు రవినాయక్ ఆంజనేయులు, రాజేందర్, సంతోష్ రావు, అశోక్, పద్మ, సరోజారెడ్డి, రెడ్డమ్మ, రేఖా తదితరులు పాల్గొన్నారు.

'ఎర్లీ బర్డ్'ను సద్వినియోగం చేసుకోండి

ఖేల్‌కాలనీ, ఏప్రిల్ 17(ఆంధ్రజ్యోతి): ఇంటి పన్ను చెల్లించేందుకు జీహెచ్ఎంసీ అమలు చేస్తున్న ఎర్లీ బర్డ్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జీహెచ్ఎంసీ చందానగర్ సర్కిల్ ఉపకమిషనర్ పి.మోహన్‌రెడ్డి ప్రజలకు సూచించారు. సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆస్తి పన్ను వసూళ్లపై రెవెన్యూ విభాగం అధికారులతో ఆయన చర్చించారు. ఏఎంసీలు, ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లు ఏప్రిల్ నెల టార్గెట్‌ను పూర్తి చేయాలని, సెలవు రోజుల్లోనూ ఆస్తిపన్ను ఇసూలు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆస్తి పన్ను చెల్లిస్తే 5శాతం రాయితీతో ముందస్తుగా చెల్లించే సౌకర్యం ఉందన్నారు. ఈ నెల 30 వరకు మాత్రమే ఈ అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో నివాస, నివాసేతర ఆస్తులపై ఎలాంటి బకాయిలు లేకుండా పన్ను చెల్లించిన వారు ఎర్లీబర్డ్ పథకానికి అర్హులని చెప్పారు. ఈ సమావేశంలో ఏఎంహెచ్ఓ మహేందర్ రెడ్డి, ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లు పాల్గొన్నారు.


సమావేశంలో అధికారులకు సూచనలు చేస్తున్న సర్కిల్ ఉపకమిషనర్ మోహన్‌రెడ్డి


ఈదురు గాలులతో వర్షం పడిన దృశ్యం


మియాపూర్‌లో రోడ్డుపై చేరిన వరద నీరు

శేరిలింగంపల్లిలో ఈదురు గాలుల బీభత్సం

- వర్షంతో రోడ్లపై చేరిన నీరు
- ట్రాఫిక్ జామ్‌తో ఇబ్బందులు పడిన వాహనదారులు

మియాపూర్, ఏప్రిల్ 17(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలో గురువారం రాత్రి కురిసిన వర్షానికి రోడ్లు జలమయమయ్యాయి. మియాపూర్, మదీనగూడ, హఫీజ్‌పేట, కొండాపూర్, రాయదుర్గం, గచ్చిబౌలి, రాయదుర్గంలో ఈదురు గాలులతో కూడిన వర్షంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ప్రధాన రహదారి చౌరస్తాలో వరద నీరు చేరడంతో వాహనాలు నెమ్మదిగా కదలడంతో వాహన దారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వర్షం, ఈదురు గాలులు, ట్రాఫిక్ జాంతో నిమిషాల వ్యవధి ప్రయాణానికి సుమారు గంటకు పైగా సమయం పట్టింది. పాపిరెడ్డికాలనీ, కొండాపూర్ ప్రాంతాల్లో ట్రాఫిక్ స్తంభించడంతో ట్రాఫిక్ సిబ్బంది క్లియర్ చేయడానికి అవస్థలు పడ్డారు.


నిరసన కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

ఈడీ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ నాయకుల నిరసన

బాలానగర్, ఏప్రిల్ 17(ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలైన సీఐడీ, ఈడీలను బీజేపీ తమ రాజకీయ ప్రత్యర్థులపై కక్ష సాధింపుల కోసం వినియోగిస్తోందని కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్ మండిపడ్డారు. నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పేర్లను ఈడీడీ చార్జీషీట్లో చేర్చినందుకు నిరసనగా ఏఐసీసీ, టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ పిలుపు మేరకు గురువారం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఈడీ కార్యాలయ ముట్టడికి తరలివెళ్లారు. మొదట నేతలంతా నై జంక్షన్ అంబేడ్కర్ విగ్రహం వద్దకు చేరుకుని ఈడీ, మోదీ, అమిత్‌షాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం ర్యాలిగా తరలివెళ్లారు కార్యక్రమంలో కాంగ్రెస్ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, సీనియర్ నాయకుడు శేరి సతీష్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రేమ విఫలమై యువతి ఆత్మహత్య

రాయదుర్గం, ఏప్రిల్ 17(ఆంధ్రజ్యోతి): ప్రేమ విఫలమై ఓ యువతి భవనం పైనుంచి దూకి ఆత్మహత్య చేసుకున్న ఘటన రాయదుర్గం పోలీసుస్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్ఐ రాములు తెలిపిన వివరాల ప్రకారం.. అసోంకు చెందిన సుల్తానాబేగం(26) మూడు సంవత్సరాల క్రితం బతుకుదెరువు కోసం నగరానికి వచ్చి ఓ హోటల్‌లో వెయిటర్‌గా పనిచేస్తుంది. హోటల్ యాజమాన్యం ఇచ్చిన రూమ్‌లోనే నివాసం ఉంటుంది. కల్‌కత్తాకు చెందిన సైదులు షేక్ గచ్చిబౌలిలోని ఓ హోటల్‌లో వెయిటర్‌గా పనిచేస్తూ అంజయ్యనగర్‌లోని బంజారా బస్తీలో అద్దెకు ఉంటున్నాడు. వీరిద్దరి మధ్య స్నేహం కుదిరి మూడు సంవత్సరాలుగా ప్రేమించుకుంటున్నారు. ఈ క్రమంలో సుల్తానాబేగం కుటుంబ సభ్యులు ఆమెకు పెళ్లి సంబంధాలు చూస్తున్నారు. విషయం తెలుసుకున్న ఆమె తనకు సంబంధాలు చూస్తున్నారని, పెళ్లి చేసుకోవాలని సైదులును కోరింది. అతడు పెళ్లికి నిరాకరించడంతో బుధవారం రాత్రి మరోసారి నిలదీసింది. దీంతో అతడు ఆమె ఫోన్ నంబర్‌ను బ్లాక్ చేశాడు. దీంతో గురువారం తెల్లవారుజామున సుల్తానా బేగం అతడు నివాసం ఉంటున్న భవనంపైకి వెళ్లి ఆరో అంతస్తు నుంచి దూకింది. స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చి ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాములు తెలిపారు.

అంతర్జాతీయ క్రికెట్ పోటీలకు నగర విద్యార్థులు


కొప్పుల మారుతి, మున్న్యసామి కార్తీక్

కేపీహెచ్‌బీకాలనీ, ఏప్రిల్ 17(ఆంధ్రజ్యోతి): నేపాల్‌లో జరిగే అంతర్జాతీయ క్రికెట్ పోటీల్లో పాల్గొనేందుకు నగరంలో చదువుతున్న ఇంజనీరింగ్ విద్యార్థులు కొప్పుల మారుతి, మున్న్యసామి కార్తీక్ ఎంపికయ్యారు. వీరిద్దరూ గతంలో అండర్-16, అండర్-19లో తెలంగాణ నుంచి పాల్గొన్నా.. ఆ తర్వాత ఇక్కడ అవకాశాలు రాకపోవడంతో ఏపీ వైపు దృష్టి పెట్టారు. దీంతో ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఒంగోలులో శిక్షణ పొందారు. నైన్ ఏ సైడ్ క్రికెట్ అసోసియేషన్ నిర్వహించిన పోటీల్లో వీరిద్దరూ సెలక్ట్ అయ్యారు. మారుతి బండ్లగూడలోని ఏఆర్ ఇంజనీరింగ్ కళాశాల, కార్తీక్ ఘట్కేసర్‌లోని సంస్కృతి ఇంజనీరింగ్ కళాశాలలో చదువుతున్నారు. వీరిద్దరూ ఆల్ రౌండర్ కేటగిరీలో మే 26వ తేదీ నుంచి 31 వరకు నేపాల్‌లో జరిగే అంతర్జాతీయ క్రికెట్ పోటీల్లో ఆడనున్నారు.

క్షమాపణలు చెప్పిన బండి రమేష్

బాలానగర్, ఏప్రిల్ 17(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్ బుధవారం రాత్రి ఓ వీడియో ద్వారా దళిత నాయకులు కోరిన విధంగా క్షమాపణలు తెలియజేశారు. అంబేడ్కర్ జయంతి రోజున గుర్రపు బగ్గీలో కూర్చున్నది వాస్తవమేనని, అందులో అంబేడ్కర్ చిత్రపటం ఉన్నదనే విషయం గమనించక పోవడం తన తప్పిదమే అన్నారు. అంబేడ్కర్ అంటే తనకు అపారమైన గౌరవం ఉన్నదని, శేరిలింగంపల్లిలో దళితులతో కలిసి అంబేడ్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. సోమవారం జరిగిన ఘటనపై క్షమాపణ చెబుతున్నానని, అంబేడ్కర్ కూడా మన్నించాలని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు.


బ్రోచర్ ఆవిష్కరణ అనంతరం మాట్లాడుతున్న కార్పొరేటర్ నర్సింహ యాదవ్

మే 3, 4 తేదీల్లో పవర్ లిఫ్టింగ్ చాంపియన్‌షిప్ పోటీలు

ఓల్డుబోయినపల్లి, ఏప్రిల్ 17(ఆంధ్రజ్యోతి): తెలంగాణ పవర్ లిఫ్టింగ్ చాంపియన్‌షిప్ 2025 ఇన్విటేషన్, బ్రోచర్‌ను కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్, తెలంగాణ పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్‌గౌడ్‌తో కలిసి తన నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నర్సింహ యాదవ్ మాట్లాడుతూ.. మే 3, 4 తేదీలలో ఓల్డుబోయినపల్లి డివిజన్ మల్లికార్జున కాలనీలో ఉన్న భాగ్యశ్రీ గార్డెన్‌లో ఈ పోటీలు ఉంటాయని తెలిపారు. రమేష్‌గౌడ్ మాట్లాడుతూ.. సబ్ జూనియర్, జూనియర్, సీనియర్, ఆల్ మాస్టర్స్, పురుషులు, మహిళలకు పోటీలు ఉన్నాయని చెప్పారు. యువకుల్లో పోరాట పటిమను, క్రీడల పట్ల ఆసక్తి పెంచేందుకు నర్సింహ యాదవ్ పోటీల నిర్వహణకు సహకారం అందించడం అభినందనీయమన్నారు.

జలమండలి మేనేజర్‌పై కార్పొరేటర్ ఆగ్రహం

కేపీహెచ్‌బీకాలనీ, ఏప్రిల్ 17(ఆంధ్రజ్యోతి): క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను తెలుసుకోకుండా ఇష్టం వచ్చినట్లు బస్తీల్లో నల్లాలకు పెట్టిన మోటార్లను సీజ్ చేస్తామంటే ఎలా అని మూసాపేట్ కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ జలమండలి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు మూసాపేట్, మోతీనగర్ సెక్షన్ల జలమండలి మేనేజర్ విలియం ప్రకాష్‌ను గురువారం ఆంజనేయనగర్‌లోని ఆయన కార్యాలయంలో కార్పొరేటర్ కలిసి బస్తీల్లో ప్రజల ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. లో ప్రెషర్‌లో నీళ్లు ఇస్తుంటే రెండవ, మూడవ ఫ్లోర్‌కు ఎలా వెళ్తాయని, బస్తీల్లో పర్యటిస్తే ప్రజలు సమస్యలు తెలుస్తాయని కార్పొరేటర్ అన్నారు. గతంలోనూ నీటి సమస్యలపై మీకు విన్నవించినా ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. వివిధ రాష్ట్రాల నుంచి బతుకుదెరువు కోసం మూసాపేట్ ప్రాంతానికి వచ్చిన పేదలకు తాగునీరు కూడా ఇవ్వకపోతే ఎలా అని ప్రశ్నించారు. మోటార్లు సీజ్, జరిమానాలు కాకుండా భరత్‌నగర్ ఈడబ్ల్యూఎస్, జనతానగర్, వడ్డెర బస్తీ, చైతన్య బస్తీల్లో ఏ మేరకు నీటి సరఫరా ఇస్తున్నారో ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. నల్లాదారులను భయభ్రాంతులకు గురిచేయకుండా వారికి సరిపడా నీళ్లు ఇచ్చే ఆలోచన చేయాలని కార్పొరేటర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎర్ర స్వామి, మల్లేష్ గౌడ్, ఐలయ్య, పోలాకి కిషోర్, రమేష్ నాయర్, అభిలాష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.